
హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు:**
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)

కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే - ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచి-తంగా పంపిణీ చేయవచ్చు.

హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.
©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం**:

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాల-లో "బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు**:

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
  - పిల్లల వయస్సు
  - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
  - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము**:

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
  - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
  - యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 4: మోషే, ఇశ్రాయేలీయుల చరిత్ర గురించి పరిచయము . . . . . . . . . . . . . . 1
2. పది ఆజ్ఞలు . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 2

## అధ్యాయము 1: Series 4: మోషే, ఇశ్రాయేలీయుల చరిత్ర గురించి పరిచయము

దేవుడు అబ్రాహాముకు చేసిన వాగ్దానాలు నెరవేరు సమయం వచ్చింది. అబ్రాహాము సంతానము ఐగుప్తు దేశములో అధికంగా విస్తరించింది. దేవుడు వాగ్దానము చేసిన కనాను దేశానికి ఇశ్రాయేలీయులు తిరిగి వెళ్ళవలసిన సమయం వచ్చింది. ఐగుప్తు దేశము నుండి కనాను దేశమునకు ఇశ్రాయేలీయులు చేసిన ప్రయాణం ఎంతో ఆసక్తికరమైనది.

ఇశ్రాయేలీయులను పంపించుమని మోషే ఫరోను అడగడం ద్వారా మన పాఠములు ప్రారంభమై మోషే మరణముతో పూర్తి అవుతాయి. మోషే జీవితంలోని 40 సంవత్సరములు ఇందులో చాలా విపులంగా గా వివరించబడ్డాయి. ఈ విషయాలన్నీ మోషేచేత వ్రాయబడ్డాయి.

ఐగుప్తు దేశం మీద పది తెగుళ్ళు, ఎర్ర సముద్రమును పాయలుగా చేయుట, మన్నా కురిపించుట, బండలో నుండి నీరు పంపుట వీటన్నింటిలో దేవుడు వారికి తోడుగా ఉండి నడిపించాడు అని మనము గ్రహించవచ్చు.

ఏ విధముగా జీవించాలి అనే విషయాన్ని దేవుడు పది ఆజ్ఞల ద్వారా మోషేకు వివరించాడు. కాని ఇశ్రాయేలీయులు దేవుని ఆజ్ఞలను అనేకమార్లు అతిక్రమిస్తూ, ప్రభువును విశ్వసించని వారుగా ఉన్నారు. వారి అవిధేయత వలన 40 సంవత్సరములు వారు అరణ్యములోనే తిరుగులాడ వలసి వచ్చింది. మోషే తన మరణానికి ముందు కూడా ప్రభువుకు విధేయులుగా ఉండమని ఇశ్రాయేలీయులను హెచ్చరించాడు. మోషే మంచి నాయకుడు, కానీ కాదేషు దగ్గర చూపిన అవిధేయత వలన వాగ్దాన దేశములోనికి ప్రవేశించ లేకపోయాడు.

ఈ పాఠాలన్నింటిలో దేవుని స్వభావమును, ఆయన ఆజ్ఞలు కట్టడలు గురించి మనము తెలుసుకుంటాము.

* దేవుని నమ్మకత్వం - తన జనులకు చేసిన వాగ్దానములు నెరవేర్చుట (1వ పాఠము)
* దేవుని శక్తి - తెగుళ్ళు - ఎర్ర సముద్రమును దాటించుట (2, 4 పాఠములు)
* దేవుని ప్రేమ, వాత్సల్యము - అరణ్యములో అవసరములు తీర్చుట (5, 6 పాఠములు)
* దేవుని పరిశుద్ధత - సీనాయి పర్వతం (7, 8 పాఠములు)
* దేవుని కోపము - పాపమును శిక్షించుట (9, 10 పాఠములు)
* దేవుని దయ - పస్కా పండుగ, సర్పమును పైకి ఎత్తుట (3,11 పాఠములు)

ప్రభువు యొక్క అద్భుత కార్యాలను చూచే ఆధిక్యత ఇశ్రాయేలీయులకు దొరికింది. ఇశ్రాయేలీయులు ఇవన్నీ చూచి ప్రభువును ప్రేమించడానికి బదులుగా ఎంతగానో తిరగబడటం మనము చూస్తాము. మానవ హృదయము యొక్క చెడుతనము దీనిని బట్టి గ్రహించవచ్చు.దేవుడు మన యెడల చూపిస్తున్న ప్రేమకు ప్రతిగా మనము ఎంతో విధేయులమై జీవించాలి అని పిల్లలకు నేర్పించాలి. దేవుని గురించి తెలిసి కూడా ఆయన నుండి దూరముగా వెళ్లడం ఎంతో భయంకరమైన విషయం.

# అధ్యాయము 2:   పది ఆజ్ఞలు

**నిర్గమకాండము 20 అధ్యాయము**

**ఉద్దేశ్యము**: దేవుడు ఇచ్చిన పది ఆజ్ఞలకు మనము విధేయత చూపాలి అని బోధించుట. ఒకవేళ మనము పొరపాటున వాటిని అతిక్రమించి పాపము చేసినట్లయితే యేసు మనలను క్షమించగలడు

**ముఖ్యాంశము**: మీరు చదువుకుంటున్న స్కూల్ లో ఎటువంటి నిబంధనలు రూల్స్ లేవు అనుకుందాము. అప్పుడు మీ స్కూల్ ఎలా ఉంటుంది? ప్రతి ఒక్కరూ తమకు ఇష్టము వచ్చినట్లు ప్రవర్తిస్తారు. విద్యార్థులు తమకు ఇష్టమైన సమయానికి స్కూల్ కి వస్తారు, నచ్చితే క్లాస్ కి వెళ్తారు, ఎప్పుడు కావాలంటే అప్పుడు లంచ్ చేసారు. ఇలా అందరూ వారికి నచ్చినట్లు చేసుకుంటుంటారు. ఇలా ఉంటే స్కూల్ లో చాలా గందరగోళంగా ఉంటుంది కదూ! అలాగే రోడ్డుపై ట్రాఫిక్ రూల్స్ లేవు అనుకోండి ఎలా ఉంటుంది? మనుష్యులు వాహనాలను తమకు ఇష్టమైనంత వేగంగా నడిపిస్తూ ఉంటారు. సిగ్నల్ దగ్గర, మనుష్యులు రోడ్డు దాటే దగ్గర తమ వాహనాలను ఆపరు. అలా జరిగితే ఎన్నో ప్రమాదాలు ఎదుర్కొనవలసి వస్తుంది. మనను సరియైన మార్గములో నడిపించటానికి మనకు కొన్ని నిబంధనలు అవసరము. దేవుడు ఇచ్చిన పది ఆజ్ఞలు మానవుని ప్రవర్తనకు ఎంత అవసరము అనే విషయం చూద్దాం.

**గతవారము**: దేవుడు సీనాయి పర్వతం మీదికి దిగివచ్చి తన చేతితో రాతి పలకలపై వ్రాసి మోషేకు పది ఆజ్ఞలు ఇచ్చినట్లు మనము చూశాము. ప్రజలు దేవునిపట్ల ఎదుటివారి పట్ల ఏ విధముగా ప్రవర్తించాలో తెలుసుకొనునట్లు పది ఆజ్ఞలను వారికిచ్చాడు. మనుష్యులు సరియైన మార్గములలో నడిచిన ఎడల సంతోషంగా ఉండగలరు. వారు చెడు మార్గాలలో నడిచి నట్లయితే తప్పక ఫలితం అనుభవించవలసి వస్తుంది. ఈరోజు దేవుని ఆజ్ఞలు, కట్టడల గురించి తెలుసుకుందాము. అవి దేవుడు కేవలం ఇశ్రాయేలీయులకు మాత్రమే కాదు కాని ప్రపంచంలోని ప్రతి ఒక్కరి కోసం ఇచ్చినటువంటి ఆజ్ఞలు. వాటిని తెలిసికొని, విధేయత చూపుట ప్రతి వ్యక్తికి ఎంతో అవసరం.

**మొదటి ఆజ్ఞ: నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు**: మనము అందరికన్నా ఎక్కువగా, అన్నిటికన్నా ఎక్కువగా ప్రభువును ప్రేమించాలి అని ఎంతో స్పష్టంగా ఈ మొదటి ఆజ్ఞలో దేవుడు చెప్పాడు. మనము నిజముగా దేవు-ని ప్రేమించినట్లయితే ఆయనను గురించిన ఆలోచనలు ప్రతిదినము మనకు ఎంతో సంతోషం కలిగిస్తాయి. ఆయనకు విధేయులమై ప్రభువును సంతోషపరిచే విధంగా జీవిస్తాము. దేవుని మన పూర్ణ హృదయముతో పూర్ణ ఆత్మతో ప్రేమించ లేకపోతే దేవుడు ఇచ్చిన మొదటి ఆజ్ఞను అతిక్రమించడం అవుతుంది. మనము ఆయనను మాత్రమే ఆరాధించాలి అని దేవుడు చెప్పాడు. ప్రభువైన యేసు కూడా తన బోధలలో దేవుని పూర్ణ హృదయముతో పూర్ణ ఆత్మతో పూర్ణ శక్తితో ప్రేమించాలి అని చెప్పాడు.

**రెండవ ఆజ్ఞ: ఎటువంటి విగ్రహములను చేసికొని పూజింప కూడదు**: దేవుడు సృష్టికర్త అయిన తనను మాత్రమే పూజించి ఆరాధించాలి అని రెండవ ఆజ్ఞలో చెప్పాడు. ఎంతోమంది సృష్టికర్తను విడిచిపెట్టి ఆయన సృష్టిని పూజి-స్తుంటారు. కర్రతో రాతితో చేసిన విగ్రహాలను ఆరాధిస్తుంటారు. సృష్టిని దేవతలుగా చేసికొని ఎంతగానో పూజిస్తూ సృష్టికర్త అయిన దేవునికి కోపం తెప్పిస్తుంటారు .

మన హృదయాలలో ఆలోచనలలో ఎక్కువ దేనికి ప్రాధాన్యత ఇస్తామో అవి మనకు దేవుళ్లుగా మారుతుంటాయి. ధన-ము, డబ్బు, పేరు, మంచి ఉద్యోగం ఇవి మనకు చాలా ముఖ్యమైనదిగా మారిపోతే దేవుని గురించిన ఆలోచనలు మనకు దూరమైపోతాయి. అందుకే మన జీవితాలలో ఎల్లప్పుడూ దేవునికి మొదటి స్థానం ఇవ్వాలి.

**మూడవ ఆజ్ఞ: దేవుని నామమును వ్యర్థముగా ఉచ్చరించుట కూడదు**: దేవుని ఎదుట ప్రమాణం చేయడం, ఒట్టు పెట్టుకోవడం తప్పు అని దేవుడు తన మూడవ ఆజ్ఞ ద్వారా తెలియ చేస్తున్నాడు. మన మాటలు యదార్థమైనవిగా అవునంటే అవును కాదంటే కాదు అనే విధముగా ఉండాలి. ఎన్నడూ దేవుని అపహసిస్తూ మనము మాట్లాడకూడదు. దేవుని కించపరుస్తూ సరదాగా మాట్లాడుకోవడం ఈ దినాలలో చాలామందికి అలవాటుగా మారిపోయింది. కానీ ఈ

విషయము దేవునికి ఎంతో కోపం కలిగిస్తుంది అని మనము గ్రహించాలి.

**నాలుగవ ఆజ్ఞ: విశ్రాంతిదినమును పరిశుద్ధముగా ఆచరించాలి** : దేవుడు ఆరు దినములు పనిచేసి ఏడవ దినమున విశ్రాంతి తీసుకొని నట్లు మనము కూడా ఒక దినము విశ్రాంతి దినముగా అనుసరించాలి అని దేవుని ఆజ్ఞ. ఆయన చూపిన మాదిరిని మనము అనుసరించాలి. ఆదివారం రాగానే ప్రతి ఒక్కరూ తమ పనులతో తీరిక లేకుండా ఉంటారు. కానీ ఆదివారము ఒక ప్రత్యేకమైన దినముగా మనము ఆచరించాలి అని దేవుని ఆజ్ఞ. ప్రతి దినము మనము చేసే పనులను మానుకుని ప్రభువు సన్నిధిలో సమయము గడపాలి అని దేవుని కోరిక. దేవుని గురించి తెలుసుకుని ,ప్రార్థించి, కృతజ్ఞతాస్తుతులు చెల్లించి ఆనందించాలి. ఆదివారం ఒక్కరోజు కాదు గాని ప్రతి దినము దేవుని స్తుతించాలి. కాని పరిశుద్ధ దినమైన ఆదివారము నాడు ఎక్కువ సమయాన్ని దేవునితో గడపాలి. అందుకే ఇప్పుడు ఆదివారము నాడు క్రైస్తవులు చర్చికి సండే స్కూల్ కి వెళ్ళి దేవుని ఆరాధిస్తారు.

**అయిదవ ఆజ్ఞ: నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుము**: పిల్లలు తమ తల్లిదండ్రులకు విధేయత చూపి వారి మాటల చొప్పున నడుచుకోవాలి అని దేవుని ఆజ్ఞ. తల్లిదండ్రులు ఏదైనా చెప్పినప్పుడు దానిని ఇష్టంతో సంతోషంగా చేయాలి. కాని ఎన్నోసార్లు పిల్లలు తమ తల్లిదండ్రులను ఎదిరిస్తారు, తిరగబడతారు. కానీ అది దేవుని ఆజ్ఞను అతిక్రమించుడమే. నీవు దీర్ఘాయువు కలిగి ఉండాలంటే తల్లిదండ్రులను సన్మానించాలని దేవుడు ఆజ్ఞాపించాడు. అందరికీ దీర్ఘాయువు కలిగి ఉండాలని ఆశ ఉంటుంది. కాని దానికి దేవుడు ఏర్పరచిన నియమము తల్లిదండ్రులను సన్మానించుట. యేసు తన తల్లిదండ్రులకు విధేయత చూపుతూ జీవించాడు. మనము నిజముగా ప్రభువును ప్రేమించే వారమైతే అన్ని విషయాలలో తల్లిదండ్రుల మాట వినాలి. ఇది ప్రభువుకు అంగీకారమైనది. (కొలస్సి 3:20)

**ఆరవ ఆజ్ఞ: నరహత్య చేయకూడదు**: ప్రతిరోజు ఎన్నో హత్యలు గురించి మనము టీవీలో,పేపర్లో చూస్తుంటాము మనిషి మరొక మనిషిని చంపడం ఎంతో క్రూరమైన విషయం. మనము ఎవరిని హత్య చేయలేదు కదా అని సంతోషపడవచ్చు, కానీ ఎదుటి వాని మీద కోపపడు ప్రతివాడు తీర్పు పొందును అని ప్రభువైన యేసు బోధించాడు (మత్తయి. 5:22). హేబెలును చంపిన కయీను దేశదిమ్మరి అగునట్లు దేవుడు శిక్షించాడు. దేవుని స్వరూపములో ఆయన పోలిక చొప్పున సృజియింపబడిన మానవుని మరొక మానవుడు చంపడం ఎంత భయంకరం!

**ఏడవ ఆజ్ఞ : వ్యభిచరింపకూడదు**: వివాహము చేసుకొని భార్యాభర్తలు తమ జీవితాంతము కలసిఉండాలి అని దేవుని ఆజ్ఞ .భర్త భార్యను, భార్య భర్తను వదలి పెట్టకూడదు. మానవుని శరీరము దేవుని ఆలయమై యున్నది గనుక దానిని అపవిత్ర పరచకూడదు. ఈ దినాలలో ఎంతోమంది భార్య భర్తలు చిన్న విషయాలకు గొడవపడి విడాకులు తీసుకుంటున్నారు. అటువంటి పనులు దేవునికి ఎంతో కోపం కలిగిస్తాయి అని తెలుసుకోవాలి. దేవుడు పరిశుద్ధుడు గనుక ఆయన సృజించిన మానవులు కూడా పరిశుద్ధులై ఉండాలి అని కోరుకుంటున్నాడు.

**ఎనిమిదవ ఆజ్ఞ: దొంగిలకూడదు**: మనది కాని వస్తువులను మనము ఎన్నడూ ఆశించకూడదు. షాపులో,స్కూల్ లో స్నేహితుల దగ్గర., తల్లిదండ్రుల దగ్గర వారికి తెలియకుండా, చెప్పకుండా దేనిని తీసికొనకూడదు. అలాచేస్తే అది దొంగిలించడం అవుతుంది. అలా చేస్తూ మనలను ఎవరూ చూడటం లేదు అని అనుకొనవచ్చు. కానీ మనము చేసే ప్రతి పనిని దేవుడు చూస్తున్నాడు అని మరిచిపోకూడదు. దొంగతనం చేయడం పాపం అని దేవుడు 8వ ఆజ్ఞ ద్వారా స్పష్టంగా తెలియచేశాడు. చిన్న వయసు నుండి ఇటువంటి పనులు చేయడం మానుకోవాలి. ఈ లోకంలోమనము చేసిన దొంగతనానికి పోలీసులు, కోర్టులు శిక్ష విధిస్తాయి. మరి వారికంటె పరిశుద్ధుడైన యేసు మనము దొంగతనం చేసినప్పుడు తప్పక కోపము కలిగివుంటాడు.

**తొమ్మిదవ ఆజ్ఞ: నీ పొరుగు వాని మీద అబద్ధ సాక్ష్యము పలుకకూడదు**: ఇతరులపై అబద్ధములు చెప్పడం పొరపాటు. ఏదైనా కష్టములో, సమస్యలు ఉన్నప్పుడు వాటి నుండి తప్పించుకోవడానికి అబద్ధాలు చెప్తుంటాము . అబద్ధాలు చెప్పడం చాలాసులభం. మనము చేసిన తప్పులను ఇతరులపై వేస్తూ తప్పించుకోవటానికి చూస్తాము. ఒక అబద్ధం కప్పిపుచ్చడానికి ఎన్నో అబద్ధాలు చెప్పవలసి వస్తుంది. మనము తప్పించుకోవడానికి ఇతరులపై అబద్ధాలు చెప్పడం పాపం.

**పదవ ఆజ్ఞ: నీ పొరుగువాని సంపదను ఆశించకూడదు** : పొరుగువారి వస్తువులను మనము ఆశించకూడదు.

మన స్నేహితులకు ఉన్న సైకిల్, సెల్ ఫోన్, కంప్యూటర్ చూసి మనము అసూయ పడకూడదు. దేవుడు మనకు ఇచ్చిన వాటితో సంతృప్తి చెంది సంతోషంగా జీవించటం నేర్చుకోవాలి.


**సందేశము**: దేవుడు మనకు పదిఆజ్ఞలు ఇచ్చాడు. మొదటి నాలుగు ఆజ్ఞలు దేవుని యెడల మనము ఎలా ఉండాలి అనే విషయాలను తెలియజేస్తాయి. తరువాత ఆరు ఆజ్ఞలు ఇతరుల పట్ల మనం ఎలా ప్రవర్తించాలి అని మనకు నేర్పిస్తాయి. మన జీవితం సరియైన మార్గాలలో నడవడానికి ఈ పది ఆజ్ఞలు ఎంతో ముఖ్యమైనవి.

**అన్వయింపు** : దేవుని జ్ఞానయుక్తమైన ఆజ్ఞలను గురించి మనము తెలుసుకున్నాము. అవి మన జీవితాలకు ఎంతో అవసరమైనవి. ఇంట్లో కూడా తల్లిదండ్రులు కొన్ని నియమాలను చెప్తారు. మీ ఆటల సమయం చదువుకునే సమయం, నిద్రపోయే సమయం కొన్ని ఖచ్చితంగా పాటించవలసి వుంటుంది. అవి పిల్లల మంచి కోసం వారు ఏర్పాటు చేసినవి కానీ చాలాసార్లు పిల్లలు వాటిని పట్టించుకోరు. తల్లిదండ్రులు చెప్పిన ప్రతి మాట వినే వారు ఎవరూ ఉండరు. కొన్ని నియమాలను పక్కన పెడుతూ, మరికొన్నింటిని వింటూ ఉంటారు. అదే విధముగా ప్రభువైన యేసు తప్ప దేవుడు ఇచ్చిన ఆజ్ఞలు ఖచ్చితంగా అనుసరించిన వారు మరెవ్వరూ లేరు.(రోమా 3:23). దేవుని మాటలు వినకపోవడం చాలా బాధాకరమైన విషయం. దేవుడు పరిశుద్ధుడు గనుక ఆయన ఆజ్ఞలను అతిక్రమించి పాపము చేయుట దేవునికి కోపం కలిగిస్తుంది. మనము చాలాసార్లు ఇతరులతో పోల్చుకుంటూ చాలా మంచివారము అని అనుకుంటాము. కానీ ఎంత మంచి వారమైనా మనము కూడా పాపులమే తల్లిదండ్రుల మాట విననప్పుడు వారు మనలను శిక్షించినట్లు గానే దేవుడు తన ఆజ్ఞలను అతిక్రమించిన వారిని శిక్షిస్తాడు. మరి మనం ఏమి చేయాలి? యోహాను1:17 లో "ధర్మశాస్త్రము మోషే ద్వారా అనుగ్రహింపబడెను. కృపయు సత్యమును యేసు క్రీస్తు ద్వారా కలిగెను"అని వ్రాయబడింది. ఎంత మంచివార్త! మనము చేసిన తప్పులకు, చూపిన అవిధేయతకు నిజముగా పశ్చాత్తాపపడి ప్రభువైన యేసును అడిగినప్పుడు ఆయన మనలను క్షమించగలడు. ఎప్పుడైనా మీ పాపాలు, తప్పులు క్షమించమని దేవునికి ప్రార్థన చేశారా!

**కంఠతవాక్యము**: నీ దేవుడైన ప్రభువును నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణ మనస్సుతోను, నీ పూర్ణ శక్తితోను, నీ పూర్ణ వివేకముతోను ప్రేమింపవలెను (లూకా 10:27)


# పది ఆజ్ఞలు

నిర్గమ 20



# పది ఆజ్ఞలు

నిర్గమ 20



# పదాలను వెతకండి

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఘ | మె | రు | పు | లు | ఏ | ఏ | భి | శ | ఏ | ర | ప | ఏ | త | ర |
| ఏ | ర | భ | చీ | క | టి | భ | ఆ | ఘ | ఏ | శ | భి | ఆ | ఏ | ఋ |
| ప | శ | గా | డి | ద | ఛ | ఢ | భి | శ | ఆ | ఆ | భి | ఘ | ఘ | ఏ |
| ప | ఏ | భ | త | వెం | ఢ | ర | ఋ | ఋ | ఎ | ద్దు | లు | ఆ | ఛ | శ |
| ర | ప | ర | ఋ | డి | ప | ని | ము | ట్టు | ప | ఛ | య | ఆ | త | భ |
| ఏ | ని | ఘ | ప | భి | గొ | ర్రె | లు | ఏ | య | త | ఏ | పే | రు | భి |
| ప | ఋ | ప | శు | వు | లు | త | త | ఏ | త | ఛ | ఏ | భ | భ | ఏ |
| బం | ర | ఏ | ఆ | ఏ | త | ఋ | ఛ | త | రా | ప | త | య | ఋ | ఛ |
| గా | భ | భ | భ | య | త | ఆ | ప | ర | లు | రూ | భి | ఆ | య | భ |
| రం | ఘ | త | ఋ | ఋ | ఢ | శ | ఆ | శ | ఢ | ప | రా | యి | ప | ఆ |
| ప | భ | ఏ | ఇ | ల్లు | ఉ | శ | బూ | ర | భి | ము | ఢ | ఘ | య | ఏ |
| రో | జు | లు | య | య | రు | ఋ | ఏ | ఋ | దు | ప | ఆ | ఘ | ఘ | త |
| ఛ | ప | ఛ | భి | ఆ | ము | ఏ | య | ప | ష్ట | ఢ | శ | భి | ఋ | భ |
| భ | ప | ప | భి | ప | లు | ఛ | శ | ఘ | త్వం | శ | ఢ | త | ఋ | య |
| ఋ | భి | భ | ఆ | ప | ఢ | ర | ఛ | ఛ | భ | ర | య | ఏ | భ | భి |

**మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.**

1. వెండి
2. బంగారం
3. రాయి
4. గొర్రెలు
5. ఎద్దులు
6. గాడిద
7. పశువులు
8. రూపము
9. ఇల్లు
10. పేరు
11. పనిముట్టు
12. బూర
13. మెరుపులు
14. ఉరుములు
15. చీకటి
16. రోజులు
17. తరాలు
18. పని
19. దుష్టత్వం